క్లుప్తంగా

వైభవంగా అప్పన్న నిత్యకల్యాణం


కల్యాణ ఉత్సవమూర్తులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి శనివారం నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ కల్యాణ మండపంలో ఉదయం 9.30గంటల నుంచి కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను వేదికపై అధిష్టింపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, సంకల్పం, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం కమనీయంగా నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి అక్షింతలు, శేషవస్త్రాలు, ప్రసాదం అందజేశారు. అలాగే స్వామివారికి సహస్రనామార్చన ఘనంగా జరిగింది.1001 నామాలతో స్వామికి అర్చన చేశారు.

అప్పన్నను దర్శించుకున్న ముత్తంశెట్టి


ముత్తంశెట్టికి ప్రసాదం అందజేస్తున్న దేవస్థానం డిప్యూటీ ఈవో సుజాత


సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని శనివారం భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు దర్శించుకున్నారు. ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని బేడామండపంలో ప్రదక్షిణ చేశారు. ఆయన పేరిట అంతరాలయంలో స్వామికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రసాదాన్ని, శేషవస్త్రాన్ని డిప్యూటీ ఈవో సుజాత అందజేశారు. దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యుడు గంట్ల శ్రీనుబాబు, 98వవార్డు వైఎస్సార్‌సీపీ నాయకుడు నడింపల్లి రామరాజు ముత్తంశెట్టి వెంట ఉన్నారు.

సందడిగా ఫ్యూజన్ ఉత్సవం


నృత్య ప్రదర్శనలో విద్యార్థులు

పరవాడ: మండలంలోని పి.బోనంగి సంస్కృతి గ్లోబల్ పాఠశాలలో ఫ్యూజన్ ఉత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా చిన్నారులు కౌబోయ్, కశ్మీరీ, రాజస్థాని, తిల్లానా వంటి నృత్య ప్రదర్శనలు చేశారు. రైతుల స్థితి గతులపై ఇచ్చిన ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. మన సంస్కృతిలో భాగమైన చిత్ర లేఖనం, జీవకళ ఆహుతులను అలరించాయి. కృత్రిమ మేధా, హెల్త్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టులు విద్యార్థుల తల్లిదండ్రుల మెప్పుపొందాయి. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పి.సూర్యనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ ఎన్.సీతాలక్ష్మి, సీఈవో కె.నిశాంత్, కోఆర్డినేటర్ రామలక్ష్మి, డ్యాన్స్, ఆర్ట్ మాస్టర్లు జ్యోతిర్మయి, ఎన్.శంకర్, డైరెక్టర్ ఉదయ నాగశ్రీ పాల్గొన్నారు.

వైభవంగా ధనుర్మాస పూజలు


పూజలందుకున్న వేంకటేశ్వరస్వామి

పెందుర్తి: వెంకటాద్రిపై కొలువుదీరిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం తిరుప్పావై సేవాకాలం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు మహర్షి రామానుజాచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. గోదాదేవి సన్నిధిలో విశేష పూజలు జరిపారు. భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

ఇది కదా అభివృద్ధి

పురుషోత్తపురం.. ప్రగతి పథం


పురుషోత్తపురంలో నిర్మించిన యాదవ సామాజిక భవనం

- సుమారు రూ.4 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి
- మరో రూ.1.67 కోట్లతో చురుగ్గా సాగుతున్న అభివృద్ధి పనులు
- రూ.1.33 కోట్లతో హెల్త్ సెంటర్ ఏర్పాటు
- రూ.40 లక్షలతో శ్మశాన వాటిక అభివృద్ధి
- రూ.23 లక్షలతో ప్రభుత్వ పాఠశాలకు హంగులు
- కాలనీల్లో సామాజిక భవనాలు, రోడ్లు, డ్రైన్ల నిర్మాణం


పురుషోత్తపురంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్ (ఫైల్)


పురుషోత్తపురంలో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్


పురుషోత్తపురంలో నాడు-నేడులో ఆధునీకీకరించిన ప్రభుత్వ పాఠశాల

పెందుర్తి: జీవీఎంసీ విలీన ప్రాంతాల్లో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నడుం బిగించింది. దశల వారీగా అభివృద్ధి పనులు చేపడుతోంది. దీనిలో భాగంగా పెందుర్తి నియోజకవర్గంలో కీలకమైన ప్రాంతం పురుషోత్తపురం(జీవీఎంసీ 94,95 వార్డుల పరిధి)ను అభివృద్ధి పథంలో నడిపిస్తోంది. ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ సారథ్యంలో సింహచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితుడు కోరాడ చందుయాదవ్ చొరవతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులకు పెద్దపీట వేసింది. దాదాపు రూ.5.67 కోట్ల నిధులు ఈ ప్రాంతానికి విడుదలయ్యాయి. అందులో ఇప్పటికే రూ.4 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తయయ్యాయి. మరో రూ.1.67 కోట్లతో వివిధ పనులు చురుగ్గా సాగుతున్నాయి.

- పురుషోత్తపురం ప్రధాన రహదారి సమీపంలో రూ.1.33 కోట్లతో డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణం చేపట్టారు. మూడు వార్డుల్లోని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు.
- పురుషోత్తపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను నాడు- నేడులో భాగంగా రూ.23 లక్షలతో ఆధునిక హంగులు దిద్దారు. విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించారు.
- రూ.40 లక్షల జీవీఎంసీ నిధులతో శ్మశాన వాటికను అభివృద్ధి చేశారు.
- సచివాలయం సమీపంలో రూ.20 లక్షలతో యాదవ సామాజిక భవనం నిర్మాణం నిర్మించారు.
- గోకుల్‌దాం కాలనీలో రూ.19 లక్షలతో రోడ్లు, డ్రైన్ల నిర్మాణం కోసం కేటాయించారు.
- గ్రామంలో ఇంటింటీ కుళాయిలు వాటర్ ప్రెజర్ పెంచడం కోసం రూ.8 లక్షలతో పనులు చేపట్టారు.
- గ్రామంలో శిథిలావస్థకు చేరిన పాత పంచాయతీ భవనాన్ని రూ.3.5 లక్షలతో అభివృద్ధి చేశారు.
- పైడితల్లి అమ్మవారి ఆలయం సమీపంలో వంతెన నిర్మాణం కోసం రూ.20 లక్షలు వెచ్చించి నిర్మాణం పూర్తి చేశారు.
- కోనాం గట్టు రోడ్లు, డ్రైన్ల కోసం రూ.20 లక్షలు కేటాయించారు.
- రూ.18 లక్షలతో డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ ప్రహరీ నిర్మాణం పూర్తి చేశారు.
- మరిడిమాంబ కాలనీలో రూ.20 లక్షలతో సామాజిక భవనం నిర్మించారు.
- న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలో పార్కు అభివృద్ధి కోసం రూ.5 లక్షలు వెచ్చించారు.
- ఏపీ హెచ్‌బీ కాలనీలో డ్రైన్ల నిర్మాణం కోసం రూ.17 లక్షలు కేటాయించారు.
- బాలాజీనగర్‌లో వాటర్ పైప్‌లైన్ ప్రెజర్ పెంచేందుకు రూ.2.5 లక్షలు వెచ్చించారు.
- పురుషోత్తపురం చర్చి రోడ్డు నిర్మాణానికి రూ.5.20 లక్షలు కేటాయించారు.

అభివృద్ధికి చిహ్నం



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మా ప్రాంత రూపురేఖలే మారిపోయాయి. ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, మేయర్ హరివెంకటకుమారి చొరవతో పురుషోత్తపురంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేశాం. ప్రస్తుతం నియోజకవర్గంలోనే మా ప్రాంతం అభివృద్ధికి మారుపేరుగా నిలిచింది. ఎన్నో ఏళ్లుగా ప్రజల పడుతున్న కష్టాలకు చెక్ పడింది.

– కోరాడ చందుయాదవ్, పురుషోత్తపురం

నా జన్మలో చూస్తాను అనుకోలేదు



నా వయసు దాదాపు 70 ఏళ్లు. నా జీవితంతో మా ప్రాంతంలో ఇంత అభివృద్ధి జరుగుతుందని అనుకోలేదు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ బాధ్యతలు తీసుకున్న తర్వాత ఊహించని విధంగా అభివృద్ధి పనులు చేశారు. కృష్ణ ఆలయ నిర్మాణం, పైడితలమ్మ గుడి దగ్గర వంతెన నిర్మాణం, శ్మశాన వాటిక అభివృద్ధి చేశారు. పేద ప్రజలకు అన్ని సౌకర్యాలు సమకూర్చారు. వైఎస్ జగన్ పదికాలాలు చల్లగా ఉండాలి.

– చీర అప్పలనాయుడు, పురుషోత్తపురం గ్రామపెద్ద

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

- సర్కారు బడుల బలోపేతంపై సీఎం జగన్ ప్రత్యేక శ్రద్ధ
- విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు ట్యాబ్‌లు దోహదం
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


అడవివరం జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థినులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ముత్తంశెట్టి

సింహాచలం: విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చారని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 98వ వార్డు అడవివరం జిల్లా పరిషత్ హైస్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందించే కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి ట్యాబ్‌లు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్య సామాన్యుడికి అందుబాటులో ఉండాలని ఆ నాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ తీసుకొచ్చి పేద విద్యార్థుల ఉన్నత చదువులకు బాటలు వేశారన్నారు. ఆయన తనయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు కల్పించారన్నారు. పేద విద్యార్థుల కోసం అమ్మఒడి, గోరుముద్ద, నాడు-నేడు, విద్యా దీవెన, వసతి దీవెనతో పాటు విద్యాకానుక తదితర కార్యక్రమాల ద్వారా పిల్లల చదువుకు కావాల్సిన అన్ని సౌకర్యాలు జగన్‌మోహన్‌రెడ్డి కల్పించారని తెలిపారు. కులమతాలకు సంబంధం లేకుండా ప్రతీ పేద విద్యార్థి ఉన్నత విద్య అభ్యసించాలన్నదే జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష అని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 8వ తరగతి పిల్లలకు క్వాలిటీతో కూడిన టాబ్స్ అందిస్తున్నారన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు కృష్ణ, వైఎస్సార్‌సీపీ 98వవార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు, 98వవార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి ఎర్ర వరహా నరసింహం, అడవివరం కోఆపరేటివ్ సొసైటీ అధ్యకుడు కర్రి అప్పలస్వామి, పార్టీ నాయకులు కర్రి సత్తిబాబు, బొట్టా శ్రీను, ఎస్.అప్పారావు, లండ భాస్కర్, ఎన్.అప్పారావు, లండ రమణ, టి.రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యారంగానికి పెద్దపీట


విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్


నూతన ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

- ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్

పరవాడ: విద్యారంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. స్థానిక జెడ్పీ బాలుర పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే విద్యార్థులకు ట్యాబ్‌లు, నూతన స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం కల్పిస్తున్నారని చెప్పారు. ట్యాబ్‌ల పంపిణీ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విప్లవానికి శ్రీకారం చుట్టారన్నారు. మండలంలో 13 జెడ్పీ పాఠశాలల్లో 8 తరగతి చదువుతున్న 752 మంది విద్యార్థుల గానూ తొలి విడతగా 300 ట్యాబ్‌లు వచ్చాయని చెప్పారు. పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం బైజూస్ కంటెంట్ లోడ్ చేసిన ట్యాబులు అందించి కార్పొరేట్ విద్యను చేరువ చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అదీప్‌రాజ్ కోరారు.

ఆరోగ్య భరోసా

ఆరోగ్య శ్రీ ద్వారా ఇకపై రూ.25 లక్షల మేర ఉచిత వైద్యం అందించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. నూతన ఆరోగ్య శ్రీ కార్డులు రూపొందించిందని చెప్పారు. తొలి విడతగా మండలానికి 1258 ఆరోగ్య శ్రీ కార్డులు మంజూరు కాగా వాటిలో పరవాడకు-832, భరిణికం-426 కార్డులు అందజేశామన్నారు. పేదలకు ఆరోగ్య భరోసా కల్పించాలన్న లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ ఆరోగ్య శ్రీ పరిధిని రూ.25లక్షలకు పెంచారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మీశ్రీనివాసరావు, జెడ్పీటీసీ పైల సన్యాసిరాజు, ఎంఈవోలు శేషశైలజ, దివాకరరావు, పరవాడ సర్పంచ్ సిరపరపు అప్పలనాయుడు, వైస్ ఎంపీపీలు బి.నాగేశ్వరరావు, బి.అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, జేసీఎస్ కన్వీనర్ వెన్నల సన్యాసిరావు, సీనియర్ నాయకులు కాసు అంజిరెడ్డి, సుందరపు అప్పారావు, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బొద్దపు చిన్నారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొద్దు అప్పలనాయుడు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

యోగానంద నారసింహుడిగా అప్పన్న


సింహగిరి మాడ వీధుల్లో స్వామికి తిరువీధి నిర్వహిస్తున్న అర్చకులు, సిబ్బంది


యోగానంద నారసింహ అలంకరణలో అప్పన్న

సింహాచలం: సింహగిరిపై నిర్వహిస్తున్న రాపత్తు ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదోరోజు శనివారం శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామి యోగానంద నారసింహుడి అలంకరణలో దర్శనమిచ్చాడు. స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని యోగానంద నారసింహుడిగా అలంకరించి శ్రీదేవి, భూదేవి సమేతంగా పల్లకీలో అధిష్టింపజేశారు. ఆళ్వారులను వేరొక పల్లకీలో వేంచేయజేశారు. సాయంత్రం సింహగిరి మాడ వీధుల్లో తిరువీధి విశేషంగా నిర్వహించారు. భక్తులు స్వామిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు.

ఆటో డ్రైవర్లకు యూనిఫారాల అందజేత


ఆటో డ్రైవర్ల సమస్యలు తెలుసుకుంటున్న విశ్వనాథనాయుడు

పరవాడ: ఆటో డ్రైవర్లు విధి నిర్వహణలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పారిశ్రామికవేత్త, పెందుర్తి మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కంచిపాటి కాశీ విశ్వనాథనాయుడు అన్నారు. పరవాడ, లంకెలపాలెం, వాడచీపురుపల్లి, దీపాంజలినగర్, ముత్యాలమ్మపాలెం ప్రాంతాల్లోని ఆటో యూనియన్లతో శనివారం సమావేశమై డ్రైవర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు, భద్రత ప్రమాణాలపై అవగాహన పెంపొందించుకోవాలని కాశీ విశ్వనాథనాయుడు సూచించారు. అనంతరం డ్రైవర్లకు యూనిఫారాలు అందజేశారు.

ముత్యాల ముగ్గులు






నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినులు శనివారం చక్కటి రంగవల్లులు తీర్చిదిద్దారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో విద్యార్థినులు రకరకాల ముగ్గులు వేశారు. విజేతలకు ప్రిన్సిపాల్ బహుమతులు అందించారు. – పెందుర్తి

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు


నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, సిబ్బంది

పెందుర్తి: సుజాతనగర్‌లోని రవీంద్రభారతి పాఠశాలలో శనివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కేక్‌లు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. కేరింతలు, డ్యాన్స్‌లతో ఉత్సాహంగా గడిపారు. డీజీఎం కె.రమ్య, ప్రిన్సిపాల్ స్వరూప పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పాతగోశాల వద్ద సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

సింహాచలం: ప్రజా సంక్షేమంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. భీమిలి నియోజకవర్గం 98వ వార్డు అడవివరంలో రూ.51.78 లక్షల జీవీఎంసీ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శనివారం ముత్తంశెట్టి శంకుస్థాపన చేశారు. సాయినగర్‌లో తారురోడ్డు పునరుద్ధరణతో గెడ్డ రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. పాత గోశాలలోని సింహగిరి పునరావాసుల కాలనీలో సీసీ రోడ్లు నిర్మించనున్నట్టు చెప్పారు. వారం రోజుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కర్రి సీతారాం, 98వ వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం, జీవీఎంసీ జోన్-8 కమిషనర్ మల్లయ్యానాయుడు, 98వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు, 98వవార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి ఎర్ర వరహా నరసింహం, సింహాచలం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యుడు గంట్ల శ్రీనుబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు లంక సత్తిబాబు, నడింపల్లి రామరాజు, వార్డు టీడీపీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాసరావు, కాలనీ నివాసితులు వరదా నరసింహమూర్తి, ముగ్గు కిరణ్, కస్తూరి సత్తిబాబు, సాయినగర్ కాలనీ అధ్యక్షుడు వేణుగోపాల్, కార్యదర్శి గుండాన జోగారావు పాల్గొన్నారు.

తూర్పుకాపు సంఘ భవనానికి స్థలం కేటాయించాలి

అడవివరంలో బీఆర్‌టీఎస్ రోడ్డు విస్తరణలో తూర్పు కాపు సంఘం భవనం తొలగిస్తుండడంతో ప్రత్యామ్నాయంగా స్థలం కేటాయించాలని తూర్పు కాపు సంఘం నాయకులు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావును కోరారు. తూర్పుకాపు సంఘం నాయకులు లోగిశ గణేష్, ఎర్ర వరహా నరసింహం, సతివాడ శంకరరావు తదితరులు వినతిపత్రం అందజేశారు.

ఆంజనేయనగర్ రోడ్డు పనుల ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న మెంటి మహేష్

పెందుర్తి: జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ సమీపంలోని ఆంజనేయనగర్ వాసుల చిరకాల సమస్య పరిష్కారం కానుంది. రూ.19 లక్షల జీవీఎంసీ నిధులతో రోడ్డు పనులు శనివారం ప్రారంభమయ్యాయి. వైఎస్సార్‌సీపీ వార్డు నేత మెంటి మహేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ చొరవతో ఈ రోడ్డు పనులకు నిధులు మంజూరు అయ్యాయని చెప్పారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు సన్నీ, వర్మ, స్వామినాయుడు, మహేష్‌బాబు, కాంతారావు, మహిళలు పాల్గొన్నారు.

ముగిసిన వర్క్‌షాప్

పెందుర్తి: స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈసీఈ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఐవోటీ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై మూడు రోజుల పాటు నిర్వహించిన వర్క్‌షాప్ శనివారం ముగిసింది. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. 72 మంది విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించారు. వర్క్‌షాప్‌లో చీఫ్ టెక్నాలజీ అధికారి జామి మణితేజ తదితరులు పాల్గొన్నారు.

పోటాపోటీగా..


సుజాతనగర్‌లో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న మహేష్

పెందుర్తి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న క్రీడా పోటీలు పోటాపోటీగా సాగుతున్నాయి. సుజాతనగర్‌లోని సీ-2 జోన్‌లో శనివారం క్రికెట్ పోటీలను వైఎస్సార్‌సీపీ నేత మెంటి మహేష్ ప్రారంభించారు. పెందుర్తి మండలం వాలిమెరక జుత్తాడ, పినగాడిలోని విస్తం ఇంజనీరింగ్ కళాశాల మైదానాల్లో క్రీడాకారులు వివిధ క్రీడా పోటీల్లో హోరాహోరీగా తలపడ్డారు.